18-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - తండ్రి ఆశ ఏమిటంటే, పిల్లలు పూర్తి-పూర్తిగా నష్టోమోహులుగా అవ్వాలి, ఎప్పుడైతే - బాబా, మీరు మా వారు, మేము మీ వారము అని దృఢమైన ప్రతిజ్ఞను చేస్తారో, అప్పుడే సత్యమైన ప్రీతి జోడించబడుతుంది"**

**ప్రశ్న:-** రుద్రుడైన శివబాబా ద్వారా రచించబడిన యజ్ఞానికి మరియు మనుష్యుల ద్వారా రచించబడుతున్న యజ్ఞాలకు మధ్యన ఉన్న ముఖ్యమైన తేడా ఏమిటి?

**జవాబు:-** మనుష్యులు ఏ యజ్ఞాలనైతే రచిస్తారో, అందులో యవలు-నువ్వులు మొదలైనవాటిని స్వాహా చేస్తారు, అవి స్థూలమైన యజ్ఞాలు. తండ్రి ఏ యజ్ఞాన్ని అయితే రచించారో, అది అవినాశీ జ్ఞాన యజ్ఞము, అందులో మొత్తం పాత ప్రపంచమంతా స్వాహా అవుతుంది. 2. ఆ యజ్ఞాలు కొద్ది సమయం కొరకు కొనసాగుతాయి, ఈ యజ్ఞము ఎప్పటివరకైతే వినాశనమవ్వదో అప్పటివరకు కొనసాగుతూనే ఉంటుంది. ఎప్పుడైతే పిల్లలైన మీరు కర్మాతీత అవస్థకు చేరుకుంటారో, అప్పుడు యజ్ఞం సమాప్తి అవుతుంది.

**పాట:- బలహీనునితో బలవంతుని యుద్ధము...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఈ అవినాశీ జ్ఞాన యజ్ఞంలో మీ ఈ రథముతోపాటు సర్వస్వాన్ని స్వాహా చేయాలి. సేవ కొరకు చాలా-చాలా చురుకుగా మరియు తెలివైనవారిగా అవ్వాలి.
2. మాయ ఎంత వేడిగా ఉన్నా కానీ, అప్రమత్తంగా ఉంటూ దాని చెంపదెబ్బ నుండి స్వయాన్ని రక్షించుకోవాలి. గాభరా పడకూడదు.

**వరదానము:- దయా భావాన్ని ధారణ చేసి సర్వుల సమస్యలను సమాప్తం చేసే మాస్టర్ దాతా భవ**

ఏ ఆత్మల సంపర్కంలోకి వచ్చినా, ఎవరు ఎటువంటి సంస్కారము కలవారైనా, అపోజిషన్ చేసేవారైనా, స్వభావాలతో ఎదుర్కొనేవారైనా, క్రోధులైనా, ఎంతటి విరోధులైనా, మీ దయా భావన వారి అనేక జన్మల కఠిన లెక్కాచారాలను క్షణంలో సమాప్తం చేస్తుంది. ఇప్పుడు కేవలం మీ అనాది-ఆది, దాతాతనపు సంస్కారాలను ఇమర్జ్ చేసుకుని దయా భావాన్ని ధారణ చేసినట్లయితే బ్రాహ్మణ పరివారం యొక్క సర్వ సమస్యలు సమాప్తమైపోతాయి.

**స్లోగన్:- మీ దయాహృదయ స్వరూపము మరియు దృష్టి ద్వారా ప్రతి ఆత్మను పరివర్తన చేయడమే పుణ్యాత్మగా అవ్వడము.**

19-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - స్మృతి యొక్క పురుషార్థం ద్వారానే కర్మాతీతులుగా అవుతారు, అందుకే ఎప్పుడూ స్వయాన్ని అన్నీ తెలిసినవారిగా భావించకండి, స్మృతి యొక్క బలముతో మీలో ఏ లోపాలైతే ఉన్నాయో వాటిని తొలగిస్తూ ఉండండి"

**ప్రశ్న:-** పిల్లలందరి అవస్థను దృఢంగా చేసేందుకు తండ్రి ఏ ఛాలెంజ్ చేస్తారు?

**జవాబు:-** పిల్లలూ, భోజనం తయారుచేసేటప్పుడు పూర్తి సమయమంతా స్మృతిలో ఉండి చూపించండి - తండ్రి పిల్లలతో ఈ ఛాలెంజ్ చేస్తారు. శివబాబా స్మృతిలో భోజనం తయారుచేస్తే అందులో శక్తి నిండుతుంది, అవస్థ చాలా బాగా తయారవుతుంది. కానీ పిల్లలు మర్చిపోతారు. దీని కొరకు ఒకరికొకరు స్మృతిని కలిగించుకునే పురుషార్థము చేయండి. డబుల్ సేవను చేయాలి. కర్మణా సేవతోపాటు నరుని నుండి నారాయణునిగా తయారుచేసే సేవను కూడా చేయండి.

**పాట:- ఓర్పు వహించు ఓ మానవా...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. పరస్పరం ఒకరికొకరు తండ్రి స్మృతిని కలిగించుకునే పురుషార్థం చేయాలి. తండ్రిని, టీచరును, సద్గురువును, ముగ్గురినీ కలిపి-కలిపి స్మృతి చేయాలి. భోజనాన్ని తయారుచేసే లేక తినే సమయంలో స్మృతిలో తప్పకుండా ఉండాలి.
2. సత్యమైన హృదయంతో తండ్రి సేవలో నిమగ్నమవ్వాలి. ముళ్ళను పుష్పాలుగా, మనుష్యులను దేవతలుగా తయారుచేసే సేవను చేయాలి.

## వరదానము:- వ్యక్త భావము నుండి అతీతంగా ఉంటూ ఫరిశ్తాగా అయి ఎగురుతూ ఉండే సర్వ బంధనాల నుండి ముక్త భవ

దేహపు ధరణి వ్యక్త భావము. ఫరిశ్తాగా అయిపోయారు అన్నప్పుడు ఇక దేహపు ధరణిలోకి ఎలా రాగలరు. ఫరిశ్తాలు ధరణిపై పాదము మోపరు. ఫరిశ్తా అనగా ఎగురుతూ ఉండేవారు. వారిని క్రింది ఆకర్షణలు ఆకర్షించలేవు. క్రింద ఉన్నట్లయితే వేటగాళ్ళు వేటాడుతారు, పైన ఎగురుతూ ఉన్నట్లయితే ఎవ్వరూ ఏమీ చేయలేరు. అందుకే ఎంత సుందరమైన బంగారు పంజరమైనా, అందులో కూడా చిక్కుకోకూడదు. సదా స్వతంత్రులు, బంధనముక్తులే ఎగిరే కళలోకి వెళ్ళగలరు.

## స్లోగన్:- అసంభవాన్ని సంభవం చేసి సఫలతను అనుభవం చేసేవారే సఫలతా సితారలు.

20-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - మీరు పురుషార్థము చేసి ఎయిర్ కండిషన్ టికెట్‌ను తీసుకోవాలి, ఎయిర్ కండిషన్ టికెట్‌ను తీసుకోవడము అనగా మాయ యొక్క వేడి గాలులు మరియు దాడుల నుండి సురక్షితంగా ఉండడము"

**ప్రశ్న:-** పిల్లలైన మీకు మహా వినాశనము యొక్క దుఃఖము కలుగుతుందా, కలుగదా? ఈ పాపము ఎవరికి అంటుకుంటుంది?

**జవాబు:-** మీకు ఈ మహా వినాశనము యొక్క దుఃఖము కలుగదు, ఎందుకంటే మీరు ఫరిశ్తాలుగా అవుతారు. ఇప్పుడు ఆత్మలందరూ దోమల గుంపు వలె తిరిగి ఇంటికి వెళ్ళాలి అన్న జ్ఞానము మీకు ఉంది. మీకు ఎవరి మృత్యువు పట్ల దుఃఖము కలుగదు ఎందుకంటే మీరు సాక్షిగా అయి చూస్తారు, ఆత్మ అయితే సదా అమరముగా ఉంటుంది అని మీకు తెలుసు. ఈ వినాశనపు పాపము ఎవరికీ అంటదు, ఇది యుద్ధము కొరకు రచించిన యజ్ఞము వంటిది. అందరూ యుద్ధము చేసుకుని, మరణించి తిరిగి ఇంటికి వెళ్తారు. ఇది కూడా డ్రామాలో రచించబడింది.

**పాట:- సభలో జ్యోతి వెలిగింది...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. శివబాబా ద్వారా లభించిన ఖజానాను అందరికీ పంచాలి. అవినాశీ జ్ఞాన రత్నాలను దానం చేసి 21 జన్మల కొరకు షావుకార్లుగా అవ్వాలి.
2. మీ అవస్థను అచలంగా, స్థిరంగా తయారుచేసుకోవాలి. గృహస్థ వ్యవహారంలో ఉంటూ కూడా కమలపుష్ప సమానముగా అయి తండ్రి పేరును ప్రసిద్ధము చేయాలి. సేవలో తత్పరులై ఉండాలి.

## వరదానము:- సంగమయుగపు ఈ కొత్త యుగంలో ప్రతి క్షణము కొత్తదనాన్ని అనుభవం చేసే ఫాస్ట్ పురుషార్థీ భవ

సంగమయుగంలో అంతా కొత్తగా అయిపోతుంది, అందుకే దీనిని కొత్త యుగము అని కూడా అంటారు. ఇక్కడ లేవడము కూడా కొత్తగానే, మాట్లాడడం కూడా కొత్తగానే, నడవడము కూడా కొత్తగానే ఉంటుంది. కొత్తదనము అనగా అలౌకికత. స్మృతిలో కూడా కొత్తదనము వచ్చింది. విషయాలు కూడా కొత్తవి, కలుసుకోవడం కూడా కొత్తగా, చూడడం కూడా కొత్తగా. చూసేటప్పుడు ఆత్మ ఆత్మను చూస్తుంది, శరీరాన్ని కాదు. సోదర దృష్టితో సంపర్కంలోకి వస్తారు, దైహిక సంబంధంతో కాదు. ఇలా ప్రతి క్షణము మీలో కొత్తదనాన్ని అనుభవం చేయండి. ఒక క్షణము క్రితము ఉన్న అవస్థ మరుక్షణము ఉండకూడదు, అంతకన్నా ముందుకు వెళ్ళాలి. ఇటువంటివారినే ఫాస్ట్ పురుషార్థీ అని అంటారు.

## స్లోగన్:- పరమాత్మ ప్రేమ ద్వారా జీవితంలో సదా అతీంద్రియ సుఖాన్ని మరియు ఆనందాన్ని అనుభూతి చేయడమే సహజయోగము.

21-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - ఎప్పటివరకైతే ఆత్మ పాత్రలో ఉంటుందో, అప్పటివరకూ తనకు 100 శాతం పూర్తి విశ్రాంతి లభించదు, విశ్రాంతి అనేది నిర్వాణధామంలోనే లభిస్తుంది, అక్కడ ఏ పాత్రా ఉండదు"

**ప్రశ్న:-** ఏ పిల్లలైతే నడుస్తూ-నడుస్తూ చదువుతో అలసిపోతారో, వారికి ఎటువంటి సంకల్పాలు వచ్చి వికల్పాల రూపాన్ని ధరిస్తాయి?

**జవాబు:-** 1. వారికి తండ్రిని వదిలేయాలి అనే సంకల్పాలు అనగా విడాకులు ఇచ్చే సంకల్పాలు వస్తాయి. బాబా అంటారు – ఈ సంకల్పం రావడం కూడా వికల్పమే. ఇటువంటి సంకల్పాన్ని చేయడం కూడా పాపమే. చదువును చదువుకోకపోవడం అంటేనే అలసిపోవడం. ఇటువంటి పిల్లలు తమ భాగ్యాన్ని పాడు చేసుకుంటారు. 2. ఒకవేళ ఏదైనా విషయం కారణంగా మాత, పితలపై అలిగితే, వారు 21 జన్మల రాజ్యాధికారాన్ని పోగొట్టుకుంటారు.

**పాట:- ఈ రోజు మానవుడు అంధకారములో ఉన్నాడు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. సంపూర్ణ దానీలుగా అవ్వాలి. సత్యతతో అంతా తండ్రికి అర్పణ చేసి కొత్త ప్రపంచం కొరకు ట్రాన్స్ఫర్ చేసుకోవాలి.
2. జీవిస్తూ ఉండగానే ట్రస్టీలుగా అవ్వాలి. అడుగడుగునా తండ్రి నుండి శ్రీమతాన్ని తీసుకోవాలి. ఎప్పుడూ శ్రీమతంపై అలిగి మన్మతంపై నడవకూడదు.

## వరదానము:- కంబైండ్ రూపధారిగా అయి సేవలో ఈశ్వరీయ ఇంద్రజాలాన్ని అనుభవం చేసే ఈశ్వరీయ సేవాధారీ భవ

స్వయాన్ని కేవలం సేవాధారిగా కాదు, కానీ ఈశ్వరీయ సేవాధారిగా భావిస్తూ సేవ చేయండి. ఈ స్మృతి ద్వారా స్మృతి మరియు సేవ స్వతహాగా కంబైండ్ అవుతాయి. ఎప్పుడైతే భగవంతుడిని సేవ నుండి వేరు చేస్తారో, అప్పుడు ఒంటరిగా ఉన్న కారణంగా సఫలత అనే గమ్యము దూరముగా కనిపిస్తుంది. అందుకే కేవలం సేవాధారి కాదు, కానీ నేను ఈశ్వరీయ సేవాధారిని – అన్న పేరు సదా గుర్తున్నట్లయితే సేవలో స్వతహాగానే ఈశ్వరీయ ఇంద్రజాలము నిండుతుంది మరియు అసంభవము కూడా సంభవమవుతుంది.

## స్లోగన్:- కర్మయోగిగా అవ్వాలంటే కమల ఆసనధారిగా (అతీతంగా మరియు ప్రియంగా) అవ్వండి.

22-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - పదవి యొక్క ఆధారము చదువుపై ఉంది, చదువుకుని మళ్ళీ చదివించాలి, వీధి-వీధిలోకీ వెళ్ళి తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి"

**ప్రశ్న:-** పిల్లలైన మీరు ఏ కోరిక నుండి అతీతముగా ఉంటూ సేవలో నిమగ్నమై ఉండాలి?

**జవాబు:-** మీరు దయార్ద్ర హృదయులైన పిల్లలు, మీరు ఎవ్వరి నుండీ ధనాన్ని తీసుకునే కోరికను ఉంచుకోకూడదు. ఈ కోరిక నుండి అతీతంగా ఉంటూ దానం చేసే సేవలో, ఇతరులను మీ సమానంగా తయారు చేయడంలో నిమగ్నమై ఉండాలి. ఎవరి భాగ్యంలో ఉంటే వారు బీజాన్ని తప్పకుండా నాటుతారు అని బుద్ధిలో ఉండాలి. ఒకవేళ ఎవరైనా వాచా లేక కర్మణా సేవను చేయలేకపోతే ధనం ద్వారా కూడా సహయోగులుగా అవుతారు. పేద పిల్లలైతే పిడికెడు బియ్యాన్ని ఇచ్చి మహళ్ళను తీసుకుంటారు.

**పాట:- ప్రియతమా, వచ్చి కలుసుకో...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. రమించే యోగులుగా అయి సేవ చేయాలి. మనసా, వాచా, కర్మణా ఏదోఒక సేవలో బిజీగా తప్పకుండా ఉండాలి.
2. రాత్రివేళ మేల్కొని సంపాదన చేసుకోవాలి. నిద్రను జయించేవారిగా అవ్వాలి. మురళిని ఎట్టి పరిస్థితిలోనూ తప్పకుండా చదవాలి.

**వరదానము:- అల్పకాలిక సంస్కారాలను అనాది సంస్కారాల ద్వారా పరివర్తన చేసుకునే వరదానీ, మహాదానీ భవ**

అల్పకాలిక సంస్కారాలు అనేవి వద్దనుకున్నా సరే మాటలు మరియు కర్మలను చేయిస్తూ ఉంటాయి, అందుకే – నా భావము అలా లేదు, నా లక్ష్యము అలా లేదు, కానీ అలా జరిగిపోయింది అని అంటారు. చాలా మంది ఏమంటారంటే – మేము క్రోధము చేయలేదు కానీ నా మాట్లాడే సంస్కారమే అలా ఉంది... కావున ఈ అల్పకాలిక సంస్కారాలు కూడా నిస్సహాయులుగా చేసేస్తాయి. ఇప్పుడు ఈ సంస్కారాలను అనాది సంస్కారాలతో పరివర్తన చేయండి. ఆత్మ యొక్క అనాది వాస్తవిక సంస్కారాలు – సదా సంపన్నముగా, సదా వరదానీగా మరియు మహాదానీగా ఉండడము.

**స్లోగన్:- పరిస్థితి రూపీ పర్వతాన్ని ఎగిరే కళ యొక్క పురుషార్థం ద్వారా దాటివేయడమే ఎగిరే యోగీగా అవ్వడము.**

23-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - ఆత్మ మరియు పరమాత్మల యథార్థ జ్ఞానము మీ వద్ద ఉంది, అందుకే మీరు సవాలు చేయాలి, మీరు శివశక్తులు"

**ప్రశ్న:-** అన్నింటికన్నా ఉన్నతమైన గమ్యము ఏది? దాని కొరకే పిల్లలైన మీరు పురుషార్థం చేస్తున్నారు?

**జవాబు:-** నిరంతరమూ స్మృతిలో ఉండడం - ఇదే అన్నింటికన్నా ఉన్నతమైన గమ్యము. స్మృతి ద్వారానే కర్మభోగము తీరి కర్మాతీత అవస్థ ఏర్పడుతుంది. ఏ మాత-పితల ద్వారానైతే అపారమైన సుఖము లభిస్తుందో, వారి గురించి పిల్లలు అంటారు - బాబా, మీ స్మృతిని మర్చిపోతున్నాము! ఆశ్చర్యము కదా. దేహీ-అభిమానులుగా ఉండే పురుషార్థము నడుస్తూ ఉన్నట్లయితే స్మృతిని మర్చిపోలేరు.

**పాట:- ఈ ఆటనంతా ఎవరు రచించారు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఉదయముదయమే లేచి స్మృతిలో కూర్చొని సంపాదనను జమ చేసుకోవాలి. మీతో మీరు మాట్లాడుకోవాలి. దేహీ-అభిమానులుగా ఉండాలి.
2. రాజయోగాన్ని, కర్మయోగాన్ని నేర్చుకోవాలి మరియు నేర్పించాలి. ఎప్పుడూ కూడా విసుగు చెంది చదువును వదలకూడదు. తండ్రిపై తప్పకుండా గౌరవాన్ని ఉంచాలి.

## వరదానము:- తండ్రి సమానంగా అనంతమైన వృత్తిని ఉంచే మాస్టర్ విశ్వ కళ్యాణకారీ భవ

అనంతమైన వృత్తి అనగా సర్వ ఆత్మల పట్ల కళ్యాణ వృత్తిని ఉంచటము - ఇదే మాస్టర్ విశ్వ కళ్యాణకారిగా అవ్వటము. కేవలము మీ కొరకు లేక హద్దులో మీరు నిమిత్తమైయున్న ఆత్మల కళ్యాణము కొరకే కాదు, కానీ సర్వుల కళ్యాణము చెయ్యాలన్న వృత్తి ఉండాలి. ఎవరైతే తమ ఉన్నతిలో, తమ ప్రాప్తిలో, తమ విషయంలో సంతుష్టతలో రాజీగా అయ్యి నడుస్తారో, వారు స్వ-కళ్యాణులు. కానీ ఎవరైతే అనంతమైన వృత్తిని ఉంచి అనంతమైన సేవలో బిజీగా ఉంటారో, అటువంటివారిని తండ్రి సమానమైన మాస్టర్ విశ్వ కళ్యాణకారీ అని అంటారు.

## స్లోగన్:- నింద-స్తుతి, మాన-అవమానాలు, హాని-లాభములలో సమానంగా ఉండేవారే యోగీ ఆత్మలు.

24-09-23 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్త బాప్‌దాదా" రివైజ్-22-12-95 మధువనం

## "సర్వ ప్రాప్తి సంపన్న జీవితము యొక్క విశేషత - అప్రసన్నతా ముక్తులు మరియు ప్రసన్నతా యుక్తులు"

- ఈ రోజు ప్రేమ సాగరుడైన బాప్‌దాదా తమ ప్రేమ స్వరూప ఆత్మలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి హృదయంలో పరమాత్మ ప్రేమ ఇమిడి ఉంది. ఈ పరమాత్మ ప్రేమ ప్రాప్తించడం కూడా ఒక్క జన్మలోనే ప్రాప్తిస్తుంది.
- బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి అన్న వస్తువేదీ లేదు అన్నది ఇప్పటి గాయనమే. మరి ఎవరికైతే సర్వ ప్రాప్తులూ ఉంటాయో, వారి జీవితములో ఏ విశేషత ఉంటుంది? సదా ప్రసన్నత. ఏమి జరిగినా సరే, సర్వ ప్రాప్తి స్వరూపులు తమ ప్రసన్నతను వదలలేరు.
- ప్రతి ఒక్క సేవాధారి మనసులో తండ్రి ప్రేమ మరియు సేవా ఉల్లాసము, రెండూ ఉన్నాయి. స్మృతి అనే సీట్‌పై చాలా మంచిగా సెట్ అయ్యి కూర్చోవాలి అని కోరుకుంటారు కానీ కొద్ది సమయము సెట్ అవుతారు, మళ్ళీ ఇటూ-అటూ కదలటం మొదలవుతుంది. కారణమేంటి? ఏకాగ్రతా శక్తి, దృఢతా శక్తిలో లోటు.
- స్వయానిదైనా లేక ఇతరులదైనా స్వార్థము పూర్తి అవ్వకపోతే, అప్పుడు సేవలో అలజడి కలుగుతుంది, అందుకే స్వార్థము నుండి అతీతముగా మరియు సర్వుల సంబంధంలో ప్రియమైనవారిగా అయ్యి సేవ చెయ్యండి.
- సత్యమైన బ్రాహ్మణులు ఎవరైతే ఉన్నారో, ఎవరైతే బ్రాహ్మణ జీవితంలో శ్రేష్ఠ జీవితం యొక్క లక్ష్యాన్ని పెట్టుకున్నారో, వారి విశేషత ప్రసన్నత. ఎవరైనా మిమ్మల్ని నిందిస్తున్నా కూడా మీ ముఖంపై దుఃఖపు అల రాకూడదు. ప్రసన్నచిత్తులుగా ఉండాలి. నిందించేవారు కూడా అలసిపోతారు. ఇలా ఉండటం సాధ్యమేనా?

### వరదానము:- అఖండ స్మృతి ద్వారా విఘ్నాలకు వీడ్కోలును ఇచ్చే మాస్టర్ సర్వ శక్తివాన్ భవ

సంగమ యుగము విఘ్నాలకు వీడ్కోలును ఇచ్చే యుగము, వేటికైతే అర్ధ కల్పము కొరకు వీడ్కోలును ఇచ్చేసారో వాటిని మళ్ళీ రానివ్వకండి. సదా గుర్తు ఉంచుకోండి - మేము విజయీ రత్నాలము, మాస్టర్ సర్వ శక్తివంతులము. ఈ స్మృతి అఖండంగా ఉన్నట్లయితే శక్తిశాలి ఆత్మల ముందు మాయ విఘ్నము రాదు. విఘ్నము వచ్చింది, మళ్ళీ దానిని తొలగించారు అంటే అఖండము, అచలము అని అనరు, అందుకే 'సదా' అన్న పదంపై అటెన్షన్ పెట్టండి. సదా స్మృతిలో ఉండటం ద్వారా సదా నిర్విఘ్నముగా ఉంటారు మరియు విజయ ఢంకా మ్రోగుతూ ఉంటుంది.

### స్లోగన్:- ఈశ్వరీయ సేవలో స్వయాన్ని ఆఫర్ చేసుకోవటమే బాప్‌దాదా యొక్క అభినందనలను తీసుకోవటము.